ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు.
2. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో ఫ్లీట్ సపోర్ట్ షిప్-1ని ప్రారంభించారు.
3. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుండి ఐదు రోజుల పాటు ఘనా, ఐవరీ కోస్ట్, ఇథియోపియా దేశాలలో పర్యటిస్తారు.
4. ఐదు టీ20 మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య మొదటి మ్యాచ్ ఈరోజు లక్నోలో జరుగుతుంది.

REV PREZ - HIMACHAL PRADESH VISIT

రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు నుంచి మూడు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్ లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా AIIMS బిలాస్‌పూర్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొని పట్టభద్రులైన డాక్టర్లకు డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి....

బైట్ – రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రేపు మనాలిలోని ప్రసిద్ధ హిడింబి ఆలయాన్ని, అటల్ టన్నెల్ రోహ్తాంగ్‌ను ముర్ము సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా బిలాస్‌పూర్, కుల్లు జిల్లాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈనెల 8 న రాష్ట్రపతి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

NSD

DAY RAJNATH - VIZAG

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో ఫ్లీట్ సపోర్ట్ షిప్-1, ఆధునీకరించిన స్లిప్‌వే-4... 300 టన్నుల గోలియత్ క్రెయిన్‌ను ప్రారంభించారు. ఫ్లీట్ సపోర్ట్ షిప్-5 కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....

బైట్ - రాజ్ నాథ్ సింగ్

NSD

GUTERRES- UNSC REFORM

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని సంస్కరించడంలో విఫలమైతే ఎదురయ్యే పరిణామాలపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ సభ్య దేశాలను హెచ్చరించారు. నిలిచిపోయిన సంస్కరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కూడా గుటెర్రస్ సభ్య దేశాలను కోరారని డిప్యూటీ ప్రతినిధి ఫర్హాన్ హక్ తెలిపారు. 1945లో ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించినప్పటి నుండి దాని సభ్యుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగినందున, ఐరాస అత్యున్నత నిర్ణయాధికార సంస్థను కాపాడుకోవాలంటే తప్పకుండా సంస్కరించబడాలని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేసిన వ్యాఖ్యాలపై హక్ ఈ వివరణ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితిని విస్తరించినట్లే, భద్రతా మండలిని కూడా విస్తరించాలని, విస్తృత సభ్యత్వానికి మరింత ప్రాతినిధ్యం వహించేలా మారాలని గుటెర్రస్ వాదిస్తున్నారని హక్ చెప్పారు.

NSD

BYPOLLS

తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. తమిళనాడులో మధురాంతకం, ధరాపురం, పుదుచ్చేరిలో తట్టాంచవాడి, పశ్చిమ బెంగాల్‌లో రెజినగర్, నందిగ్రామ్ అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపు శుక్రవారం చేపడతారు.

NSD

BJP

ఉత్తరప్రదేశ్ నుంచి రానున్న రాజ్యసభ ఎన్నికల కోసం బీజేపీ - ఎనిమిది మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓజా, ప్రకాష్ పాల్, విద్యాసాగర్ సోంకర్, గోపి కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శ్రుతి గంగ్వార్‌లను పార్టీ బరిలోకి దించింది. ఈ పేర్లను బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదించింది. ద్వైవార్షిక ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఈరోజే చివరి గడువు. ఉత్తరప్రదేశ్ నుండి 10, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ నుండి ఒక్కొక్కటి చొప్పున రాజ్య స్థానాలకు ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 16న జరగనుంది.

NSD

JAISHANKAR - THREE NATION VISIT

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుండి ఐదు రోజుల పాటు ఘనా, ఐవరీ కోస్ట్, ఇథియోపియా దేశాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ ఆయా దేశాల విదేశాంగ మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. స్నేహం, సహకారానికి సంబంధించిన ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించడానికి ఈ మూడు దేశాల నాయకులను కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి సహకారం, సామర్థ్య పెంపుదల, ప్రజల మధ్య సంబంధాలతో సహా వివిధ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరుగుతాయి.. అలాగే పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా ఆయన తమ అభిప్రాయాలను పంచుకుంటారు. అడిస్ అబాబాలో ప్రాంతీయ మిషన్ అధిపతుల సమావేశానికి కూడా డాక్టర్ జైశంకర్ అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటన - గ్లోబల్ సౌత్ దేశాలతో భారతదేశం ఐక్యతను మరింత బలపరుస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

VICE PREZ - SANSKRIT UNIVERSITY

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు న్యూఢిల్లీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ సంస్కృత విశ్వవిద్యాలయ రెండో స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మురళీమనోహర్ పాఠక్ మీడియాతో మాట్లాడుతూ... ఈ స్నాతకోత్సవంలో 13 వందల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని, అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపరాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ పతక బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఈ వేడుకలో 240 మంది విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయనుండగా, 2024, 2025, 2026 విద్యా సంవత్సరాలకు చెందిన 60 మంది విద్యార్థులు బంగారు పతకాలను అందుకుంటారని ఆయన తెలిపారు.

NSD

NAIDU ATF PRICES

పశ్చిమాసియా సంక్షోభం - ప్రధాన ఆందోళనల్లో ఒకటిగా మారిందని, ఇది విమాన ఇంధన ధరల పెరుగుదలకు దారితీసి గణనీయమైన భారాన్ని మోపుతోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... పరిస్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వం ఎయిర్‌లైన్స్, చమురు మార్కెటింగ్ కంపెనీలతో ATF ధరల గురించి చర్చిస్తోందని చెప్పారు. అన్ని వర్గాల భాగస్వాములతో సమావేశం నిర్వహించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

NSD

IND-WEST INDIES T20I

ఐదు టీ20 మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగే మొదటి మ్యాచ్ ఈరోజు లక్నోలోని ఏకనా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. 2026 ఆసియా క్రీడలలో స్వర్ణ పతకం సాధించిన తర్వాత, వన్డే అంతర్జాతీయ సిరీస్‌లో 2-1 తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత వెస్టిండీస్‌పై తమ

విజయ పరంపరను కొనసాగించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. తదుపరి నాలుగు T20 మ్యాచ్‌లు ఈ నెల 9, 11, 14, 17 తేదీలలో రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులలో జరుగుతాయి.

NSD

IMD WEATHER

కేరళ, మాహె, కర్ణాటక తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న రెండు, మూడు రోజుల్లో జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్ లక్షద్వీప్‌లలో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఉత్తరప్రదేశ్, విదర్భలలో రానున్న రెండు మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా తెలిపింది.

NSD

NIGERIA- PLANE CRASH

బెనిన్ సిటీ నుండి లాగోస్‌కు వెళ్తున్న నైజీరియన్ సైనిక విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 32కి పెరిగింది. ఈ 32 మంది బాధితులలో 25 మంది ప్రయాణీకులు, ఏడుగురు సిబ్బంది ఉన్నారు. ప్రాణాలతో ఎవరూ బయటపడలేదని ఆ దేశ అధ్యక్షుడు బోలా టినుబు చెప్పారు. విమాన ప్రమాదానికి కారణాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని నైజీరియన్ ఎయిర్ ఫోర్స్ ను ఆదేశించారు.

NSD

GAURAV::JATIN DP-I 06.10.2026

DAY RAJNATH - VIZAG

Defence Minister Rajnath Singh today launched Fleet Support Ship-1, laid the keel for Fleet Support Ship-5 and inaugurated the upgraded Slipway-4 and a 300-tonne Goliath Crane at Hindustan Shipyard Limited in Visakhapatnam.

The upgraded Slipway-4, along with the new crane, will enable the shipyard to build and launch vessels of up to 45,000 DWT. This will increase its capacity to undertake the construction of larger vessels.

Fleet Support Ship-1 is the first of five Fleet Support Ships being built for the Indian Navy. The 43,500-tonne ship entered the waters of the Bay of Bengal 18 months after the commencement of steel cutting.

The Fleet Support Ships will provide fuel, water and other supplies to Indian Navy warships at sea, helping them remain deployed for longer periods. The keel laying of Fleet Support Ship-5 marks further progress in the construction of the series.

<><><>ALLU MURALI/ VIJAYAWADA/ MAIL/1149 HRS

GAURAV DP-I 06-10-2026

NAIDU ATF PRICES

Union Civil Aviation Minister Ram Mohan Naidu today said that the West Asia crisis is one of the major concerns as it has put a significant burden leading to rise in aviation turbine fuel ATF prices. Talking to media in New Delhi, Mr. Naidu said that the government is in discussions with airlines and Oil Marketing Companies (OMCs) regarding ATF prices to assess the situation. He said that the ministry will hold a meeting with all stakeholders and then take a decision.

Byte- Ram Mohan Naidu

https://x.com/ians_india/status/2107337328574525888?s=20

AKSHIT/1151 HRS

<><>VISHNU/1052

GAURAV DP-II 06.10.2026

NIGERIA- PLANE CRASH

The death toll after a Nigerian military plane flying from Benin City to Lagos crashed has climbed to 32. The 32 victims comprised 25 passengers and seven crew members. President Bola Tinubu confirmed that there were no survivors and directed the Nigerian Air Force to immediately launch a thorough investigation into the cause of the crash. According to Aviation Minister Festus Keyamo, the Air Force ATR-42 aircraft was on a routine mission yesterday when air traffic controllers lost contact with it. The wreckage was later located near the coastal town of Igbokoda in southwestern Nigeria, close to a naval base, and search and rescue teams were deployed.

SANYUKTA/NET/1026

Polling is underway for bye-elections to five Assembly constituencies in Tamil Nadu, Puducherry and West Bengal, and Nagaon Lok Sabha seat in Assam. In Tamil Nadu, voting is taking place for Madurantakam and Dharapuram assembly seats, in Puducherry for Thattanchavady Assembly seat and Rejinagar and Nandigram assembly seats in West Bengal. The counting of votes will be taken up on Friday.

<><><>

BJP has announced the name of eight candidates for upcoming Rajya Sabha polls for Uttar Pradesh. Party has fielded Dharampal Singh, Radhakant Ojha, Prakash Pal, Vidyasagar Sonkar, Gopi Krishna Pandey, Priyanka Singh Rawat, Ram Pratap Singh Chauhan, and Shruti Gangwar. The names were approved by the BJP Central Election Committee. Today is the last day for filing nominations for the biennial elections.

Polling for the Rajya Sabha seats across Uttar Pradesh, Uttarakhand and by election to a lone seat in West Bengal will be held on 16th of this month. The elections will cover 10 seats from Uttar Pradesh and one from Uttarakhand.

<><><>

SHUKLA MP-II

06.10.2026

GUTERRES- UNSC REFORM

United Nations Secretary-General António Guterres has warned

member states about the consequences of failing to reform the UN Security Council. According to Deputy Spokesperson Farhan Haq, Guterres also encouraged the member nations to move forward with the stalled reform process. Haq made the remarks when asked about comments by External Affairs Minister Dr. S. Jaishankar that the UN's highest decision-making body must be reformed to remain relevant, given that UN membership has nearly quadrupled since the organisation was established in 1945. Haq said Guterres has consistently maintained that, as the United Nations has expanded, the Security Council must also expand and become more representative of the wider membership.

SANYUKTA/IANS/0642

SHUKLA MP-II
06.10.2026

IND-WEST INDIES T20I

In Men's Cricket, India will face West Indies in the first match of the five-match T20 International series at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow today. The match will start at 7 PM IST. After winning gold at the 2026 Asian Games and a convincing 2-1 win in the One Day International series, the hosts will aim to continue their winning run against the West Indies. As many as 10 members of India's Asian Games 2026 team have been picked for the series, while three players from the ODI squad are also part of the team. West Indies, on the other hand, have brought in a few power-packed reinforcements for the T20 International in the form of Shimron Hetmyer, Rovman Powell and Romario Shepherd. The next four T20 matches will be played in Ranchi, Indore, Hyderabad and Bengaluru on 9, 11, 14 and 17, of this month.

SANYUKTA/CB/NET/0540

GAURAV::JATIN DP-I 06.10.2026

JAISHANKAR - THREE NATION VISIT

External Affairs Minister Dr. S. Jaishankar, will be on a five day visit to Ghana, Côte d'Ivoire and Ethiopia from today. During the visit, Dr Jaishankar will hold bilateral meetings with his counterparts and meet with leadership of all three nations to review close bilateral ties of friendship

and cooperation. Discussions will cover whole gamut of bilateral ties across sectors, including trade and economic, development cooperation, capacity building, and people to people ties. He will also exchange perspectives on regional and global matters of mutual interest. In Addis Ababa, External Affairs Minister will also chair the Regional Heads of Mission (HoMs) Conference. Ministry of External Affairs said, the visit of Dr Jaishankar is reflective of India’s commitment to deepen its partnership with Africa, and will further India’s solidarity with Global South.

ANUPAM MISHRA/1015 HRS

VICE PREZ - SANSKRIT UNIVERSITY

Vice-President C P Radhakrishnan will deliver the second convocation address of the Lal Bahadur Shastri National Sanskrit University, in New Delhi today. Talking to Akashvani News, Vice-Chancellor of the University, Professor Murlimanohar Pathak said that over one thousand 300 students are expected to participate in the convocation. He said the Vice-President will present Shankar Dayal Sharma Medal awards to three meritorious students, who have demonstrated the highest academic performance. He said that during the event, 240 students will be awarded PhD degrees, while 60 students from the three academic years 2024, 2025, and 2026 will receive gold medals.